# నో పార్కింగ్

శామ్రావుకి ఆవేశంతో ఆనందంగా ఉంది. ఆనందంగా ఎందు కుందంటే ఆ రోజునుండి అతనికి ఆటోవాళ్ళతో బాధ ఉండదు.

అంటే అతను స్కూటర్ కొన్నాడని కాదు అర్థం. అతను మంచి హోదా అయిన ఉద్యోగంలో ఉన్నాడు. కాబట్టి ఏకంగా కారే కొనుక్కు న్నాడు.

శ్యామ్రావు ఎక్కడికి వెళ్ళినా ఆటోల్లోనే వెళ్తాడు. ఆటోలకి చాలా ఖర్చుకావడమే కాకుండా వాళ్ళు మానసికంగా పెట్టే హింసని కూడా భరించాలి!

శ్యామ్రావు ఓసారి తనని ఆటోవాళ్ళు ఎలా బాధపెట్టిందీ తల్చు కున్నాడు.

చాలామటుకు ఆటోవాళ్ళు "ఆటో....వస్తావా?" అని అడిగితే ఆటోలో కూర్చుని తీరిగ్గా సిగరెట్టు కాలుస్తూ "రాను...."అని సమాధానం చెప్తారు.

ఒకసారి ఒక ఆటోవాడు ఇలాన్నే సమాధానం చెప్తే శ్యామ్రావుకి ఒళ్ళుమండి "అలాంటప్పుడు ఇంట్లో ముసుగు తన్ని పడుకోక రోడ్డుమీదికి ఆటోవేసుకునెందుకొచ్చావ్?" అంటూ గట్టిగా అరిచాడు.

శ్యామ్రావు తన మీద అలా అరవడంతో ఆటోవాడికి కోపం వచ్చి "నా ఇష్టం.... నేను పడుకుంటా....లేపోతే ఆటో తోలుకుంటా.... మధ్యలో నీదేంది బే!...." అన్నాడు.


అంతే....శామ్రావు ఆటోవాడి కాలరు పట్టుకున్నాడు- ఆటోవాడు శ్యామ్రావు పీకపట్టుకున్నాడు.

శ్యామ్రావు బేర్ ర్ మని ఆటోవాడి ముక్కుమీద గుద్దాడు. ఆటోవాడు కేర్ ర్ మన్నాడు. వాడు కేర్ ర్ మనడం మిగతా ఆటోవాళ్ళు విని చుట్టూ మూగి శ్యామ్రావుని చితకబాదేరు.

చాలాసార్లు ఆటోవాళ్ళు మీటర్ మీద ఎక్స్ట్రా అడిగితే వాళ్ళతో గొడవపెట్టుకున్నాడు శ్యామ్రావు.

అలా వాళ్ళతో చికాకుల్ని తలుచుకుని ఇప్పుడు తమ కారు ఓవరైనందుకు సంతోషంతో కెవ్వుమని కేకేశాడు.

"దబ్బ"మని తనకి సమీపంలోనే పెద్దశబ్దం అయితే తలతిప్పి చూశాడు శ్యామ్రావు.




నేలమీద తన భార్య రమణి బోర్లాపడి ఉంది.

"నీకెప్పుడూ హడావిడే.... అసలే మన యింటి గచ్చునున్నగా ఉంటుంది. అలా స్పీడుగా నడిచి జారిపడకపోతేనేం?.... అన్నాడు శ్యామ్రావు భార్యవంక చూసి చికాకుగా.

రమణి నేలమీదినుండి లేచి బట్టలకంటిన దుమ్ముదులుపుకుని భర్త వంక కొరకొరా చూసింది.

"ఏంటీ?.... నేల నునుపా?.... అందుకని జారిపడ్డానా?.... అంటూ చరచరా భర్తదగ్గరికొచ్చి నెత్తిన ఒకటి మొట్టింది.

"నామ్మోవ్...." అన్నాడు శ్యామల్రావు.

"మెల్లగా మొత్తే అంత చేటున అరిచారేం?"

"కిటికీలు తెరిచి ఉన్నాయ్.... పక్కింటాళ్ళు చూస్తారుగా....అందుకని భయంతో అట్టాకేకేశానంతే....హిహి.... నువ్వెందుకలా మొట్టావ్?.. మొగుణ్ణిలా మొట్టొచ్చా? తప్పుకదమ్మా....హిహిహి...." అన్నాడు మస్కాకొడ్తూ శ్యామల్రావు.

"మరి మీరెందుకట్టా అరిచారు? మీ అరుపువల్లే నేనులిక్కిపడి బోర్లాపడ్డాను" అంది రమణి చురచురా చూస్తూ.

"నేను కారు ఓనర్నయ్యానుగా, ఇంక ఆటోవాళ్ళతో బాధలు తప్పాయిగా.... అందుకనే సంతోషంతో అట్టాకేకేశాను.... హిహి.... ఏమనుకోబాకేం?"అని చొక్కా ప్యాంటువేస్కొని చెప్పుల్లోకాళ్ళదూర్చాడు.

"ఎక్కడికెళ్తున్నారు?" అడిగింది రమణి.

""నాపెన్నుపోయింది. ఈ వేళ ఆఫీసులో రస్కోడానికి వాళ్ళనీ వీళ్ళనీ అడిగి చాలా ఇబ్బందైంది. అందుకే బజారెళ్ళి ఓ మాంచి పెన్నుకొనుక్కుందామనీ...." చెప్పాడు శ్యామల్రావు.

"ఇంట్లో వుంటే నాకు మాత్రం యేం తోస్తుంది.... నేను కూడా మీతోవస్తా.... కొత్త కార్లో షికారు కొట్టినట్టు వుంటుంది...." అంది రమణి.

ఇద్దరూ కార్లో ఆబిడ్స్‌కి బయలుదేరారు. ఆబిడ్స్‌లో కారు ఒక పక్క పార్క్‌చేశాడు శ్యామల్రావు.

ఇద్దరూ కారు దిగారు. కారు లాక్‌చేసి రెండడుగులు ముందుకేశారో లేదో ఒక ట్రాఫిక్ కానిస్టేబులు విజిలేస్కుంటూ పరుగెత్తుకువచ్చాడు.

"హమ్మదొంగా.... ఎక్కడికి పోతావ్?" అన్నాడు శ్యామ్రావుని చూసి చెవుల్దాకా నవ్వుతూ.

శ్యామ్రావు వెనక్కి తిరిగి చూశాడు నన్నేనా ఇంకెవర్నైనా అంటున్నాడా అని. వెనకాల ఎవరూ లేరు.

శ్యామ్రావుకి కంగారుపుట్టింది.

కొంపదీసి వీడు నన్ను కార్లదొంగ అని అనుకోడంలేదు కదా?....

"ఏయ్ ఏంటి నన్ను దొంగ అంటున్నావ్? ఏంటి నీ ఉద్దేశం?...." మనసులో బెరుగ్గా ఉన్నా ధైర్యంగా అడిగాడు.

"మరి అనక?.... చలాన్ కట్టొద్దాసార్?" అన్నాడు కానిస్టేబుల్.

"చలానా?.... ఎందుకూ?" ఆశ్చర్యంగా అడిగాడు శ్యామ్రావు.

"ఇక్కడ నో పార్కింగ్ కాబట్టి.... ఊ....ఊ.... తియ్యి సార్ ఇరవై అయిదు రూపాయలు.... హిహి...." అన్నాడు కానిస్టేబులు హుషారుగా.

"అదేంటి....ఇక్కడ" పార్కింగ్ అని పెద్దఅక్షరాల్తో బోర్డుంటే నోపార్కింగ్ అంటావేం?.... చూడు ఆ బోర్డు!.... చూశావా?.... కనిపించిందా?" గర్వంగా అన్నాడు శ్యామ్రావు.

"ఆ బోర్డుమీదే చిన్న అక్షరాల్తో ఇక్కడ ఏయే రోజుల్లో పార్క్ చేయాలో రాసుంది.... చూడండి!.... యేం సార్ కనిపించిందా?....హి?" అన్నాడు కానిస్టేబులు నవ్వాపుకుంటూ.

"నువ్వు చెప్పినట్టు అక్కడేం రాసిలేదే!!" అయోమయంగా బోర్డు వంక చూస్తూ అన్నాడు శ్యామ్రావు.

కానిస్టేబులు ఒకసారి కిలకిలా నవ్వి జేబులోంచి భూతద్దం తీసి శ్యామ్రావుకిచ్చాడు.

"ఇప్పుడు చూడు సార్...."

శ్యామ్రలావు భూతద్దంలోంచి చూస్తే కనిపించింది. అక్కడ 1, 7, 9, 11 ఇలా బేసి సంఖ్య ఉన్న తారీఖుల్లో పార్క్ చేయాలి అని ...సి ఉంది. ఆ రోజు పదవ తారీఖు.

"మరి ఈ రోజు ఎక్కడ పార్క్ చేయాలి?" నీరసంగా అడిగాడు.

కానిస్టేబులు శ్యామ్రలావు చేతిలోంచి భూతద్దం తీసుకొని కిసు ...న నవ్వుతూ అన్నాడు.

"ఈవేళ రోడ్డుకి అటువైపు పార్క్ చేయలి! ఊఁ....ఊఁ ఇరవై ...ఇదురూపాయలు చలాన్ కట్టండి...."

"నాకు తెలీక ఇక్కడ పార్క్ చేశా బాబూ.... రేపట్నుండి ...క్కడే పార్క్ చేస్తాలే...." అన్నాడు శ్యామ్రలావ్.

"హిహి.... రేపు కూడా ఇరవై అయిదు రూపాయలు చలాన్ ...ాలని మోజుగా ఉందా సార్?.... రేపు అక్కడ కాదు, ఇక్కడ ...ర్క్ చేయాలి!. హి....హి...."

శ్యామ్రలావు నెత్తికొట్టుకున్నాడు.

"ఊఁ.... ఊఁ.... మరి డబ్బులు తియ్యండి...." అన్నాడు కాని ...బులు.

"అది కాదయ్యా.... రోడ్డు మీద కారు డ్రైవ్ చేసేవాళ్ళకి ...రంగా ఫుట్‌పాత్ మీద ఉన్న పార్కింగ్ బోర్డుమీద ఏఏ తేదీల్లో ...ర్క్ చేయాలో మరీ అంత చిన్న అక్షరాల్తో రాస్తే ఎలా కని ...స్తుంది?...." అడిగింది రమణి కళ్ళు చిట్లించి.

"అది నాకేం తెలీదు.... చలాన్ కట్టాల్సిందే.... ఊఁ ఊఁ.... ...ాలీ.... మారాం చేస్తూ అన్నాడు కానిస్టేబులు.

"వీడితో మనకేంటండి.... ముష్టి ఇరవై అయిదు రూపాయలకే... ... మొహానపడెయ్యండి...." విసుక్కుంటూ శ్యామ్రలావుకి వెంకి జల్ల ...ిండి.

"ఇది మరీ బాగుంది....నాకు ఇరవై అయిదు రూపాయలు క్షవరం

కాక నీ చెంకి జల్లలు కూడా తినాలా? ఇట్లాగైతే నిన్నెప్పుడూ ఎకిక్క తీస్కెళ్ళ నంతే...." శ్యామ్రావు బుంగమూతి పెట్టాడు.

కానిస్టేబులు కిసుక్కున నవ్వాడు.

"అచ్చం మా ఆవిడలాగానే చేస్తుంది సార్ మీ ఆవిడ...."

శ్యామ్రావు ఇరవైఅయిదు రూపాయలకి చలాన్ కట్టి క తీస్కొని బయలుదేరాడు.

ఎక్కడా పార్కింగ్ ప్లేస్ కనబడ్డంలేదు. రోడ్డు పొడుగునా కా ఆపి ఉన్నాయ్.

ఊళ్ళో అందరికీ కార్లున్నట్టున్నాయ్-దేశంలో అందరూధనవంతు పోతున్నారా?.... మిడిల్ క్లాస్ ఫామిలీవాళ్ళే లేరా?

విసుగుపుట్టి జుట్టుపీక్కున్నాడు శ్యామ్రావు.

"ఇంత రద్దీ రోడ్లో అట్టా స్టీరింగొదిలేసి జుట్టు పీక్కుంటారేం కావాలంటే మీ జుట్టు నేను పీకుతాను. మీరు స్టీరింగ్ చూస్కోండి.. అంది రమణి విసుగ్గా.

అలా వెళ్ళగా....వెళ్ళగా....వెళ్ళగా ఒకచోట రోడ్డు ఖా కనిపించింది.

హమ్మయ్య....ఇక్కడ రోడ్డు ఖాళీగా ఉంది. కారుని ఇక్క పార్క్ చెయ్యొచ్చు అంది రమణి....

"ఉండు....ఇక్కడెక్కడైన నో పార్కింగ్ బోర్డుందేమో.. అని కార్లోంచి తొంగిచూశాడు శ్యామ్రావు. అక్కడ పార్కింగ్ గాని నో పార్కింగ్ అనిగానీ ఏ బోర్డూలేదు.

కారక్కడ పార్క్ చేసి బయటికి రాగానే ఎదురుగా ఉన్న బ షాపులోంచి ఒక మనిషి బయటికి వచ్చి శ్యామ్రావు మెడమీద గ కొరికేశాడు.

"బాబోయ్!....ఏంటిది!" బెంబేలు పడిపోతూ అరిచాడు శా మ్రావు.

"మరి మా షాపు ముందు అడ్డుగా కష్టమర్లకి దారిలేకుండా కారాపితే కొరకనా?.... ఇలా కారు అడ్డుగా ఉంచేకష్టమర్లు పక్కషాపులోకి దూర తారు...." అంటూ షాపతను చిందులు వేశాడు. శ్యామ్రావు ఎంత నచ్చ జెప్పాలని చూసినా అతను విన్లేదు. చివరికి నీ షాపులో ఓ చీర కొంటాంలే. కాస్సేపు కారిక్కడే ఉండనీ అంటే ఊరుకున్నాడు. ఆ షాపులో రమణికి వచ్చినట్టు ఒక చీర కొన్నాడు. తరువాత పెన్‌షాప్‌కి బయలుదేరారు.

"మనం కార్లో చాలా దూరం వచ్చేశాం.... ఇప్పుడు అక్కడిదాకా నడుచుకుని ఎలా వెళ్తాం. ఆటోలో వెళ్దాం." అంది రమణి.

శ్యామ్రావు నెత్తి కొట్టుకుని ఆటోని పిలిచాడు. అలవాటు చొప్పున వాడు ముందురానని తరువాత ఎక్స్‌ట్రా ఇస్తే వస్తానని అన్నాడు.

ఆ విధంగా ఆటోలో వెళ్ళి పెన్ను కొనుక్కొని మళ్ళీ ఆటోలో కారు దగ్గరికి వచ్చి కారు తీస్కెళ్ళారు.

శ్యామ్రావు ఎక్కడికైనా వెళ్ళాల్సి వచ్చినప్పుడు తను వెళ్ళా ల్సిన ప్రదేశానికి ఒక కిలోమీటరు అవతల కారు పార్కింగ్‌కి ప్లేస్ దొరకడం మళ్ళీ అక్కడినుండి ఆటోలో తను వెళ్ళాల్సిన చోటికి వెళ్ళడం శ్యామ్రావుకి అలవాటైపోయింది.

ఆ విధంగా కారుకొన్నా ఆటోవాళ్ళతో అతనికి బాధ తప్పలేదు.